## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:160 | శుక్రవారం జనవరి 2, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## తిరుమల లడ్డూకు భలే గిరాకీ

### భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు

గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది.


పేజి 2లో ▶



## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

### పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు

హైదరాబాద,జనవరి1: ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, పేజి 2లో ▶



## శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ



శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

- అమరజీవి జలధారలు' కార్యక్రమంతో నీటి సంరక్షణ
- గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'
- డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల



:గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

పేజి 2లో

## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల



2లో

### స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి

కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది.

## రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

### 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్



2లో

## రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ



2లో

ప్రారంభించిన పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు

## లోక్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు.. పాల్గొన్న గవర్నర్ దంపతులు



విజయవాడ: లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుఛరే అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

### 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు

అమరావతి: నూతన సంవత్సరం వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 5 రకాల కేటగిరిలకు చెందిన భూములను 22ఏ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు నూతన సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం చేశారు. మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించినట్లు మంత్రి చెప్పారు.



2లో

## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంతరి పొన్నం



2లో

## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు: ఉత్తమ్



హైదరాబాద్: పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న ద ృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు.

2లో

## ప్రజల గుండెల్లో కేసీఆర్ శాశ్వతం: కేటీఆర్

హైదరాబాద్: గెలుపోటములు తాత్కాలికమని.. ప్రజల గుండెల్లో కేసీఆర్ శాశ్వతమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ తిరోగమనం ప్రారంభమైందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో పార్టీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ సందరరేగా ఆయన మాట్లాడారు."యూరియా కోసం రైతులు చలికి వణుకుతూ క్యూలైన్‌లో ఉన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటై మనపై కత్తులు దూస్తున్నాయి. మనల్ని తుదముట్టించేందుకు రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు మనల్ని ఎవరూ ఏం చేయలేరు. మనం విజయం సాధిస్తాం.. ధర్మం మనవైపు ఉంది" అని కేటీఆర్ అన్నారు.



## మంచిర్యాల జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం.

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్జనవరి 1, 2026:**



మంచిర్యాలజిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా



షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, వివిధ విభాగాల అధికారులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ మంచిర్యాల జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసముద్రం న్యూస్ తెలుగు డైలీ క్యాలెండర్ దివ్య క్షేత్రం భద్రాద్రిలో ఆవిష్కరణ.

**జన సముద్రం న్యూస్ జనవరి 1**
**బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో ప్రజలకు వార్తలు అందిస్తున్న జన సముద్రం న్యూస్ తెలుగు డైలీ, తెలుగు క్యాలెండర్ ను జన సముద్రం న్యూస్భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జనసముద్రం న్యూస్ బ్యూరో చీఫ్ రామావఝుల. రవికుమార్ దివ్య క్షేత్రం భద్రాద్రిలో పురోహితుల ద్వారాజన సముద్రం క్యాలెండర్ను ఆవిష్కరింపజేశారు నిజమైన వార్తలు అందిస్తున్న జనసముద్రం న్యూస్ ప్రజల మద్దతు పొందు తోందని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి బ్రాహ్మణ పురోహితులు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుగు ప్రజలకు తెలియజేశారు.

## స్టేషన్ టౌన్ - కేసముద్రం మున్సిపాలిటీ బగార బువ్వ కోడికూర బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 1**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో షాప్ యజమాని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు పని కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బగార బువ్వ కోడికూర మీల్స్ అండ్ కర్రీస్ షాప్ ప్రారంభోత్సవం గురువారం జరగగా ఈ ప్రారంభోత్సవ వేడుకలో గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాణ్యమైన భోజనంతోపాటు క్వాలిటీ మైంటైన్ చేయాలని యజమానికి సూచించారు. కేసముద్రం మండల ప్రజలందరూ బగార బువ్వ కోడికూర షాప్ కు వచ్చి రుచి చూసి పోవాలన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి ఎంపీ చామల.



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు లిశ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు...

## రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ

మొదటి పేజీ తరువాయి

విజయవాడ,జనవరి1(ఆర్ఎన్ఎ):రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోధుమపిండి పంపిణీని ప్రారంభించింది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు. 17లక్షల కార్డు హోల్డర్స్కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమపండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పిల్లలు, వృద్ధులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్గా ఇది బాగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం కూడా బాగుంటుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

### 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు

మొదటి పేజీ తరువాయి

ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు దానిని సుమోటోగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధించిన పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు. రైతులు, భూ యాజమానుల హక్కులను రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. రైతులు, భూ యాజమానుల హక్కులు రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు. రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఫిబ్రవరి నుంచి ఫ్రీ హోల్డ్ అమలు చేసేలా జీవోఎం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రేపట్నుంచి ఇంటింటికీ వచ్చి కొత్త పాస్ పుస్తకాలను సిబ్బంది రైతులకు అందిస్తారని తెలిపారు. భూముల విషయంలో తప్పు జరిగిందని తేలితే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. భూముల అక్రమాల నివారణకు ప్రత్యేకంగా యాప్ను తీసుకువస్తున్నామన్న మంత్రి... యజమాని భూమికి సంబంధించి సర్వే నెంబర్తో ఆధార్ లింక్ చేస్తున్నట్లు వివరించారు. పరిష్కరించ లేని వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా గ్రీవెన్స్లో వస్తున్నాయని, ఒవర్ వర్క్ లోడ్ వల్లే తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు సకాలంలో సేవలందించ లేకపోతున్నారన్నారు. వీలైనంత త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు: ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

"పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోంది" అని ఉత్తమ్ మండిపడ్డారు.

## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి,జనవరి1: రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు– 2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో అభివృద్ధి లో ఎల్లికట్ట గ్రామం మరో అడుగు.....

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జనవరి 01**





ఎల్లికట్ట గ్రామం లో ఈ రోజు గత కొంత కాలంగా అపరిశుభ్రంగా ఉన్న త్రాగు నీటి ట్యాంకులను శుభ్రం చేయడం జరిగింది అలాగే చెన్నకేశవ & ఆంజనేయస్వామి ఆలయంకి వెళ్ళే దారి ఇరువైపుల ముళ్ళ చెట్లను తొలగించి మరియు మట్టి పోపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట గ్రామ సర్పంచ్ సుమిత్ర బీమయ్య ,బంధిగయ, నక్కపోతూ తిరుపతి, జనార్ధన్, నుకం తిరుపతి, పాల్గొనడం జరిగింది

## తిరుమల లడ్డూకు భలే గిరాకీ

మొదటి పేజీ తరువాయి

ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్ఠలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

మొదటి పేజీ తరువాయి

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీల సెల్సియస్కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల

మొదటి పేజీ తరువాయి

గుడ్ రిటర్న్స్ వెబ్సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

## రాజస్థాన్లో ఉగ్రకుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి

**150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్**

జయపుర,జనవరి1: రాజస్థాన్లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్తో పాటు 200 దాకా ఎక్స్ఎ÷–లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడవైన వైర్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

**భారీగా సాగిన మద్యం అమ్మకాలు**

**డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం**

హైదరాబాద్,జనవరి1: రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి ఆదాయం రావడంతో ఆనందం వ్యక్తమవుతోంది.

# ప్రాథమిక పాఠశాల కు సౌకర్యాలను కల్పిస్తాం



జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 1)

ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ల. ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల కు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని గురువారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు 11వ వార్డు సభ్యుడు ఎస్కే సమద్ వారి కుమారుడు స్మారకార్థం మంచినీటి ప్లాంటును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు అసంపూర్ణంగా ఉన్న రెండు తరగతి గదులకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయించి పూర్తిస్థాయిలో పనిచేసేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం గౌస్ బాధ్యత తీసుకోవడం జరిగింది అన్నారు 26 జనవరి కి ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి స్వీట్లు నిమ్మ బాలచందర్ రెడ్డి విద్యార్థులకు ప్రైజులను సమకూరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు పాఠశాలలో గ్రీనరీ కనపడే విధంగా మొక్కలను ఒకటో వార్డు సభ్యుడు సిరిపురం ప్రమీల మహేందర్ అందించడం జరుగుతుందన్నారు రెండు రోజులలో పాఠశాలకు నీటి వసతిని సమకూరుస్తానని అదనంగా టాయిలెట్లు గదులను కూడా మంజూరు చేపిస్తానని సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు హామీ ఇచ్చానన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజ్ పాలకవర్గానికి సన్మానం చేశారు వార్డు సభ్యులు దొమ్మాటి వెంకటలక్ష్మి అంబటి పద్మ జెల్ల రవి. అనరాశి నర్సింలు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మెదక్‌సిద్దిపేట జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం

- నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులు
- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ప్రమాదాలు, మరణాలు
- బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్



ఎల్కతుర్తి జనవరి 01 (జనసముద్రం)

ఎల్కతుర్తి మీదుగా వెళ్లే మెదక్ సిద్దిపేట జాతీయ రహదారి గత కొద్ది నెలలుగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణ మరమ్మతు పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో నడిరోడ్డుపై కంకర విస్తరించి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయని ఇప్పటికే పలువురు గాయపడటంతో పాటు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో సరైన సూచిక బోర్డులు, హెచ్చరికలు లేకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పనులపై పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో మరిన్ని ప్రాణనష్టాలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్షణమే రోడ్డు పనులను వేగవంతం చేసి నడిరోడ్డుపై ఉన్న కంకరను తొలగించి ప్రయాణికుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను మాంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ...

- స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకోవడం





జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను పురస్కరించుకొని తెలంగాణ శాసనసభ్యుడు బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈరోజు ఉదయం శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ముందుగా ఆలయ వ్యవస్థాపకులు శ్రీ మానేపల్లి రామారావు శ్రీ మురళి కృష్ణ ఆలయ అర్చకులు ప్రత్యేకంగా స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతించారు పొన్నం ప్రభాకర్ గారి దంపతులు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయంలోని జల నారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ వ్యవస్థాపకులు పొన్నం ప్రభాకర్ గారి దంపతులకు లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి గారిని ఉదయం అభిషేక దర్శనం చేసుకుని వేద పండితులు మంత్రిగారికి ఆశీర్వచనం...





**మంత్రి గారికి జ్ఞాపికతో స్వామివారి తీర్థప్రసాదాలు అందజేత...**

**మంత్రిగారికి బొక్క ఇచ్చి శాలువాతో సన్మానం..**

పోత్నాక్ జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గారిని ఉదయం అభిషేక దర్శనం చేసుకుని వేద పండితులు మంత్రిగారికి ఆశీర్వచనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు పాల్గొని మంత్రి గారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్జర్వర్ బోనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతున్న ప్రమోద్ కుమార్ మంత్రి గారికి 1994 రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియట్ ఆఫీస్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమం సంబంధించి ఆనాటి ఫోటోగ్రాపికను అందజేయడం జరిగింది మంత్రి కొన్న ప్రభాకర్ అట్టి ఫోటోను చూసి ఆశ్చర్యపోయి 32 సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు అనేక ఉద్యమాలు పోరాటాలు చేశామని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. మంత్రిని ఉన్న ప్రభాకర్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పడిగల ప్రదీప్ బెండ సాయి సిద్ధార్థ భరత్ గౌడ్ చిర్ర శ్రీశైలం రమేష్ నాయక్ దాసరి మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి ఘన స్వాగతం పలికిన పోత్నక్





జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

నిన్న రాత్రి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రోడ్డు రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి నిన్న రాత్రి విచ్చేసి రాష్ట్రపతి భవన్ వద్ద గెస్ట్ హౌస్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసి దానిని మేము ప్రభుత్వం లోకి రాగానే ఒక్కొక్కటిగా సరి చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి గారికి మంత్రివర్గ సహచరులకు అందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో దర్గాయి హరి ప్రసాద్ పడిగెల ప్రదీప్ పిట్టల బాల్ రాజు పట్నం ప్రణయ్ జిల్లా ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ జన్మదిన వేడుకలు ...



మేడ్చల్ మల్కాజిగిరి, 01 జనవరి, జనసముద్రం న్యూస్

మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ జన్మదిన వేడుకలను డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి , కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రేమ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా సుమారు 30 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసి, సామాజిక సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్, వేముల శ్రీనివాస్, శంకర్, బ్రహ్మయ్య రాము, సచిన్ ఉపేందర్, సోమయ్య, వాజిద్ అలీ, ఆరిఫ్, సలీం, రోజా, కృష్ణవేణి, పద్మ, మోయిన్, మజీద్, రామకృష్ణ, కిషోర్, రత్నభూషణ్, ఆంథోనీ, హరికిషన్ రాహుల్, అత్తర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్, శాంతాబాయి, నాగమణి, రేవతి సహా పలువురు మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లూరు గ్రామశాఖ, యువత కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు..



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

ఇల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మరియు యువత కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఘనంగా తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కిశోర్ గారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు యువత సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత ప్రజల దగ్గరకు తీసుకెళ్లేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తెపరుపు సంగయ్య గారు, కోట. రాకేష్, కోట. వెంకటేశ్వర్లు, కోట. వాసు, కటారపు. పుల్లయ్య, గద్దల. కళ్యాణ్, గద్దల. రాకేష్, కోట. శ్రీను, కోట. అశోక్, యువత కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు ఏసీపీ కార్యాలయాన్ని, మహేశ్వరం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేయాలి

## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్



పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ముంగిటకు ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడం హర్షనీయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన, పూర్వపు సమితి ఆమనగల్లు మండల కేంద్రంలో ఏసీపీ( పోలీస్) కార్యాలయం ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్ ను ఆమనగల్లు ఏసీపీ కార్యాలయంలో కలిపి.. ఆమనగల్లు ఏసీపీ కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల ప్రజలకు జిల్లా కార్యాలయాన్ని రంగారెడ్డి కలెక్టరేట్ కు సమీపంలో ఉండడంతో ప్రజలకు ఎంతో ఆమోదయోగంగా ఉంటుందని ఆచారి చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి.. ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయంతో పాటు, కడ్తాల్ పోలీస్ స్టేషన్ ను ఆమనగల్లు ఏసీపీలో కలపాలని, ఆమనగల్లు ఏసీపీని మహేశ్వరం డీసీపీలో కలిపేలా గౌరవ ఎమ్మెల్యే, ఎంపీ లు కృషి చేయాలని డిమాండ్ చేసారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్,

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి.1**





మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు - 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 01.01.2026 నుండి 03.01.2026 వరకు జరుగుతుందని అన్నారు.డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్ బి అధికారులచే 04.01.2026 నుండి10.01. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అధికలోడు మరియు అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయడం ఎన్ ఎస్ ఎస్/ ఎన్ సి సి వాలంటీర్ల ను ర్యాలీలో పాల్గొని టాక్సీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రయాణికుల భద్రత గురించి అవగాహన కల్పించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం జిల్లాలో ఉన్న గ్రామాల్లో ఉత్తమ రోడ్డు భద్రతను పాటిస్తున్న ఒక గ్రామాన్ని ఎన్నుకోవడం సినిమా హాల్లో ప్రదర్శనలు చేయడం వాహనాల ఫిట్నెస్ మరియు పొల్యూషన్ పత్రాలను తనిఖీలు చేయడం 11.1.2026 నుండి 17. 1. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటల తో అవగాహన కల్పించడం 18.1.26 నుండి 24.1.26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన ఆప్స్ గురించి ప్రమాదాలకు ప్రతి స్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25.1. 26 నుండి 30.1. 26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 31.1.26 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 1**



మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియంలోజనవరి1, 2026 న కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కురవి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఎన్నికైన ఎర్ర నాగేశ్వర్ రావు ని మరియు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కుంజా రాంబాబు ని సంయుక్తంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన సమావేశమునకు అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గా హాజరైన అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ.మన వాకర్ మిత్రులైన శ్రీ ఎర్ర నాగేశ్వరరావు కొరవి గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయకమని, వారు భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఒక వ్యక్తి రైలు పట్టాల మధ్యన నిలబడి ఆత్మహత్య ప్రయత్నం చేస్తుండగా గమనించిన పోలీస్ కానిస్టేబుల్ కుంజా రాంబాబు అర్ధరాత్రి అని కూడా చూడకుండా తన విధులలో భాగంగా, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడడం జరిగినది. అందుకు వారు చేసిన సాహసానికి కృతజ్ఞతలు అని అన్నారు. రాంబాబు మన అసోసియేషన్ సభ్యుడు అయినందుకు మనందరికీ గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఆర్ డి షాపు యజమాని ప్రవీణ్ కుమార్ సభ్యులందరికీ ఉచితంగా కీ చైన్స్ పంపిణీ చేయడం జరిగినది. ఇంకనూ ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య , ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి సోమ విష్ణు వర్ధన్ ,ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, మేడ వెంకటేశ్వర్లు, పెద్ది వెంకన్న , వెంకటేశ్వర్లు, శ్యామ్ రావు, రాజన్న, నిధుల వెంకన్న, రామకృష్ణారావు, దేవేందర్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పగడయ్య ,ఉపేందర్, మావూరి మల్లేష్, దామోదర్ , రఫీ ,శ్రీనివాస్ ,నాగరాజు ,దేవ్ సింగ్ , వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అందుగులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు

**- నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం**
**- పంచాయతీ పాలకులకు ఆత్మీయ సన్మానం చేసిన విద్యా గురువులు ఆనందాన్ని వ్యక్తం చేసిన విద్యార్థి విద్యార్థినీల తల్లిదండ్రులు**

**జన సముద్రం న్యూస్ : జనవరి 1 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**





తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ నెలలో జరిగిన రెండవ సాధారణ ఎన్నికలలో పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన గుర్రపు అంజయ్య ని , ఉప సర్పంచ్ గా ఎన్నికైన తలారి స్వప్న ని , 4వ వార్డు సభ్యులు పొలివేన కుమార్ లను గురువారం రోజు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం. రామయ్య 2026 నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను పాఠశాలకు ఆహ్వానించి గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డు సభ్యులచే విద్యార్థుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని , కేక్ కట్ చేయించి , నూతనంగా ఎన్నికైన గ్రామ ప్రజా ప్రతినిధులకు శాలువా , పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందుగులపల్లి గ్రామ సర్పంచ్ గుర్రపు అంజయ్య మాట్లాడుతూ మా గ్రామంలో పిల్లలందరికీ నాణ్యమైన చదువు అందించాలని పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు. హెచ్ఎం. రామయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల వలనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఉపాధ్యాయుడు లింగమల్ల శంకరయ్య మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు గ్రామాలు అభివృద్ధి చెందితే మండలం అభివృద్ధి చెందుతుంది మండలాలు అభివృద్ధి చెందితే జిల్లాల అభివృద్ధి చెందుతాయి జిల్లాల అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని అలాంటి గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధుల సేవలే కీలకమని తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఒకవైపు పంచాయతీ పాలకులు ఒక వైపు విద్యాబుద్ధులు చెప్పే విద్యా వ్యవస్థలోని విద్య గురువులు రెండు వ్యవస్థలు కలిసి మా గ్రామాన్ని అన్ని రకాలుగా ముందంజలోకి తీసుకువెళ్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు అర్పిన్ , సోమి చెట్టి , లింగమల్ల శంకరయ్య ,శీర్షా , ఆయా సుమా , అటెండర్ లక్ష్మయ్య , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన పినపాక సర్పంచ్ అలివేలు.

**పినపాక, జనవరి 1,జన సముద్రం న్యూస్.**

పినపాక గ్రామ సర్పంచ్ అలివేలు లబ్దిదారులకు ఇశీదిరమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు,ఉప సర్పంచ్ ను మహిళా సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల నాయకులు, వివోఏలు పాల్గొన్నారు.



# వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి...

**జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు**

**జన సముద్రం న్యూస్ : జనవరి 01( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**



ప్రభుత్వం అందిస్తున్న వివాహ ప్రోత్సాహక బహుమతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల, సకలాంగులకు వివాహం చేసికొనినచో ప్రభుత్వం అందిస్తున్న రూ. 1,00,000 వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు, దివ్యాంగులను వివాహం చేసుకొనిన కూడా మంజూరు చేయడానికి ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసినారు. కావున దివ్యాంగులు, సకలాంగులు వివాహం చేసికొన్న తేదీతో 19.05.2025, తరువాత దివ్యాంగులను వివాహం చేసుకున్న దంపతులు www.epass.telangana.gov.in అనే వెబ్సైట్ ద్వారా ధరఖాస్తు చేసికొని సంబంధిత దరఖాస్తు ఫారం ను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయములో అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇల్లూరు యస్సీ కాలనీ యువతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు మర్తా ఈశ్వరరావు.

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్**



ఇల్లూరు గ్రామంలోని యస్సీ కాలనీ యువతకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్తా ఈశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యువతతో మాట్లాడుతూ కొత్త సంవత్సరం అందరికీ శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.యువత సమాజ మార్పులో కీలక పాత్ర పోషిస్తుందని, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు యస్సీ కాలనీ యువత పాల్గొన్నారు.

# డాక్టర్ జంగా నవీన్ రెడ్డి గారికి ఇల్లూరు యువత జన్మదిన శుభాకాంక్షలు..

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..మధిర:-**



హైకేర్ హస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ జంగా నవీన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లూరు యువత హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ నిరంతర సేవలతో ప్రజల ప్రాణాలు కాపాడిన డాక్టర్ నవీన్ రెడ్డి గారి సేవలను ఈ సందర్భంగా యువత కొనియాడారు. ప్రజారోగ్యానికి అంకితభావంతో పనిచేస్తున్న ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇల్లూరు యువత ఆకాంక్షించింది..

# వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను అధిక సంఖ్యలో భక్తులతో కిటకిట స్వర్ణగిరి.





**●దివ్య క్షేత్రం వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కోవ లక్ష్మణ్**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గ ఇన్చార్జ్ బిజెపి పార్టీ మాజీ పార్లమెంటు సభ్యుడు కోవా లక్ష్మణ్ ఈరోజు ఉదయం కుటుంబ సమేతంగా ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు ముందుగా స్వామివారి పాదాల వద్ద ఆలయ వ్యవస్థాపకులు శ్రీ మానేపల్లి రామారావు శ్రీ మానేపల్లి మురళీకృష్ణ శ్రీ మానేపల్లి గోపికృష్ణ కే లక్ష్మణ్ గారికి ప్రత్యేకంగా స్వాగతం పలికారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు అనంతరం ఆల వ్యవస్థాపకులు స్వామి వారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాద్ ని కే లక్ష్మణ్ గారి దంపతులకు అందజేశారు.

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గజరాజును మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి స్వర్ణగిరి శ్రీమన్నారాయణ దేవాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు స్వర్ణగిరి శ్రీమన్నారాయణ దివ్య క్షేత్రంలో గజ మహారాజుకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఫౌండర్ మానేపల్లి రామారావు మన్నేపల్లిగోపికృష్ణ మన్నేపల్లి మురళి కృష్ణ వ్యవస్థాపకుల సమక్షంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజరాజును మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజరాజు దర్శనం పొందారు.





# మతాలకు అతీతంగా

●అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్న ప్రసాదం

●మెట్ పల్లిలో మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషాకోరుట్ల నియోజకవర్గం

జనసముద్రం న్యూస్ జనవరి 01 మెట్ పల్లి :





మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశాడు ఓ ముస్లిం సోదరుడు. పట్టణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి, అందరికి ఆదర్శంగా నిలించాడు మెట్ పల్లి పట్టణానికి చెందిన మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా. పట్టణానికి చెందిన సుమారు 25 మంది స్వాములకు బిక్ష చేశారు. ఇందులో భాగంగా గురువారం మెట్ పల్లి చెందిన ఎండి ఖుతుబొద్దీన్ పాషా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశాడు. స్వయంగా అయ్యప్పలకు వడ్డించి తాను భిక్షను తిని మత సామరస్యాన్ని చాటి అందరికి ఆదర్శంగా నిలిచాడు. మతాలను పక్కనపెట్టి ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అయ్యప్ప మాల ధారణ సమయంలో ముస్లిమ్ సోదరులు ఎవరో ఎకరు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నారని తెలిపారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఖుతుబొద్దీన్ పాషా మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేయించడం చాలా సంతోషంగా ఉందని మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు అయ్యప్ప స్వాములు. మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు.. ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వామి దీక్ష భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## దండేపల్లి ఎక్లేసియా చర్చ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రేమవిందు భోజనాలు పెట్టారు

ఎల్కతుర్తి జనవరి 01(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో కాజీపేట ఎక్లేసియా చర్చ్ అనుబంధ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్, ఉప సర్పంచ్ శనిగరపు సందీప్, పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు వంగరాజ కొమురయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చ్ అధ్యక్షులు జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, చర్చిలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం చర్చిలో ప్రేమ విందు ఏర్పాటు చేసి గ్రామంలోని పేదలకు భోజనాలు అందించడం ఆనవాయితీగా కొనసాగుతోందని చెప్పారు. అలాగే గత 20 సంవత్సరాలుగా ప్రతి న్యూ ఇయర్ సందర్భంగా పేదలకు బట్టలు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను ఘనంగా స్వాగతించి, జ్ఞాపకంగా మోమెంటోలు అందజేశారు. అనంతరం న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. చర్చ్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచ్, ఉప సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, ఉపాధ్యక్షులు జూపాక రమేష్, జూపాక కోనేరు, జూపాక సుధాకర్, జూపాక రాజయ్య, ఏలియా, బాబు, సంఘ కాపరి జూపాక నిర్మల జోసెఫ్, జూపాక జోయల్‌తో పాటు సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 2026 నూతన సంవత్సర వేడుకలు

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 1



మహబూబాబాద్ పట్టణ పరిధిలోభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నేడు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో నిర్వహించడం జరిగింది . ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు అన్నారు ఈ నూతన సంవత్సరం మహబూబాద్ పట్టణ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వారు ఎంచుకున్న లక్ష్యాలు నెరవేరాలని వారు పనిచేస్తున్న రంగాల్లో దినదిన అభివృద్ధి చెంది అందరూ ఆనందంగా ఉండాలని అన్నారు మానుకోటలో ప్రజలందరూ కులమతాలు లేకుండా ఐకమత్యంతో కలిసి మెలసి ఉండాలన్నారు ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ శ్రేణులు అందరూ జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే శతాబ్ది సభలు జయప్రదం చేయాలన్నారు ఈ నూతన సంవత్సరంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను మానుకోట ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వీరవల్లి రవి వెలుగు శ్రావణ్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి చిదిరాల జ్ఞానేశ్వర్ మంద శంకర్ అల్లి వేణు,గాదం శ్యాంప్రసాద్ యాదవ్ పుల్లకండం రమేష్ బల్లెం శ్రీకాంత్ రాగం మల్లయ్య మేక వెంకటేష్ మెతుకు కుమార్ ఓం ప్రకాష్ పరమేశ్వర్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ కూరాకుల పాల్ తండా శ్రీనాథ్ మంద శ్రీను రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన జైపూర్ మీడియా అసోసియేషన్ ప్రారంభోత్సవం,





●ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన జైపూర్ సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ శ్రీధర్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 1 2026:

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో జైపూర్ మీడియా అసోసియేషన్. రిజిస్ట్రేషన్ నెంబర్ 465/2025 (ప్రెస్ క్లబ్)ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్ ఐ శ్రీధర్ లు హాజరయ్యారు. సిఐ నవీన్ కుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో 4వ స్తంభంగా జర్నలిజం ను పేర్కొంటారని,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పత్రికలు పని చేయాలని,ప్రజల అభివృద్ధి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పల్లా రాజశేఖర్,గౌరవ అధ్యక్షులు కట్కూరి తిరుపతి,ఉపాధ్యక్షులు మంతెన సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి నేరెళ్ల నరేష్ గౌడ్,కోశాధికారి సిరిపురం మధు,సహాయ కార్యదర్శి గాజుల సదానందం,ప్రచార కార్యదర్శి మహమ్మద్ నజీర్, కార్యవర్గ సభ్యులు మార్క శేఖర్,తొడుపునూరి కృష్ణమూర్తి ,రేగుంట వెంకటేశ్వర్లు,మంతెన సతీష్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ బెల్లంపల్లి 7మండలాల కమిటీ ఎన్నిక,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 1 2026:


TELANGANA RAJYADHIKARA PARTY
MAHESH VARMA
తేదీ : 01/01/2026

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ పరిధిలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశానుసారంగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ సూచన మేరకు, బెల్లంపల్లి నియోజకవర్గం లోని 7మండలాలకు అధ్యక్ష, కార్యదర్శులను నియమించడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని మంచిర్యా ల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ తెలిపారు. బాధ్యతల్లో నియమించబడినవారు పార్టీ నిర్మాణానికి కృషిచేయాలని, గ్రామ,మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ... పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నూతన సంవత్సరంలో నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని ప్రతిఒక్కరికి శుభాకాంకాలు తెలియజేసారు. ఈ నియామక ఉత్తర్వులను పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్ ప్రకటించారు. వివరాలు ఇలా ఉన్నాయి కాసిపేట అధ్యక్షులు పిట్టం వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జాడి సాయి తేజ, కన్నెపెల్లి అధ్యక్షులు గోమాస దాగయ్య, ప్రధాన కార్యదర్శి కోడిపే వెంకటి, నెన్నెల అధ్యక్షులు తాళ్ల మహేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీకాంత్, బెల్లంపల్లి అధ్యక్షులు సాగాల లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, వేమనపల్లి కాయిత సంతోష్, ప్రధాన కార్యదర్శి దొంతుల శ్రీకాంత్, భీమిని అధ్యక్షులు కళ్యాణం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జంగపెల్లి ప్రవీణ్, తాండూర్ అధ్యక్షులు వాసాల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి బుద్దార్తి స్వామి లను నియమించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాజిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 1)



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు. రాస్తా రోకోలు,నిరసనల,ర్యాలిలు. పబ్లిక్ మీటింగ్ లుసభలు. సమావేశాలు నిర్వహించరాదని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## జన్నారం మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ అధ్యక్షుడిగా కామన్ పల్లి గ్రామానికి చెందిన జునుగురు గణేష్ నియామకం

●పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుంది

●ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 01



పార్టీ కోసం పనిచేసే కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు గురువారం రోజున ఖానాపూర్ పట్టణం లోని బి ఆర్ ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన జునుగురు గణేష్ కి జన్నారం మండల బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పజెప్పూ దానికి సంబంధించిన నియామక పత్రాలను ఆయన అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు కార్యకర్తలందరూ పార్టీ కోసం కృషి చేయాలని కేసీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేసేలా కృషి చేయాలన్నారు అనంతరం నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు లిఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ కి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేస్తామననీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు జునుగురు గణేష్ తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు.

పినపాక, జనవరి 1,జన సముద్రం న్యూస్.



పినపాక ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు కార్యాలయం సిబ్బంది, సెక్రటరీలతో కలిసి నిర్వహించారు. గురువారం పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, సూపర్డెంట్ శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, కార్యాలయం సిబ్బంది ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన మాజీ కార్పొరేటర్...

మేడ్చల్ మల్కాజిగిరి, 01 జనవరి, జన సముద్రం న్యూస్



నూతన సంవత్సర సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావుని గురువారం మల్కాజిగిరి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, ప్రేరణాత్మక వాతావరణంలో సాగింది అని జగదీష్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సుధాకర్, కోటేష్ , జనార్ధన్, శ్రీకాంత్, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కొందరు నా ఫెయిల్యూర్ కోరుకుంటున్నారు

## రాజాసాబ్ డైరెక్టర్ మారుతి వ్యాఖ్య

సంక్రాంతి బరిలో నిలవనున్న 'ది రాజాసాబ్' ప్రచారంలో మారుతి బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మారుతి ఒక ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'మీరు విజయం సాధించకూడదని కొందరు కోరుకుంటున్నారు. ఈ సినిమాకు కూడా ఆదరణ రాకూడదని అనుకుంటున్నారు. వాళ్లు అలా ఎందుకు ఆలోచిస్తున్నారు' అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తున్నారని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారు. పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకోవచ్చు. ఈర్ష్య, అసూయ మానవ నైజం. నేను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతోనే అలా అనుకుంటారు. నేను ఇప్పుడు చిన్న సినిమాల ఈవెంట్లకు వెళ్తున్నాను. ఒకవేళ నాకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ల భయం. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారు కానీ.. నేను అలా ఆలోచించేవాడిని కాదు. ఈసారి కథ చెబుదామని నా దగ్గరకు వస్తే నేను పట్టించుకోనేమో.. అదే ఫెయిల్ అయితే మనల్ని చూస్తాడని వాళ్లు అనుకుంటున్నారని మారుతి అన్నారు. 'ది రాజాసాబ్' తర్వాత చిన్న సినిమా తీయాలనుకుంటే తీస్తాను. చాలా కథలు ఉన్నాయి. అగ్ర నటుడితో తీశాను కదా.. అన్నీ ఆ స్థాయిలోనే తెరకెక్కించాలి అనే కోరికలు లేవు. నాకు కథ ముఖ్యం. ఏ హీరో సెట్ అవుతారు అనుకుంటే ఆయనతో తీస్తాను. ఎప్పుడూ పని ఉండాలని మాత్రం కోరుకుంటానని చెప్పారు.

# సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా

కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.



# స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి – సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.








# సంక్రాంతి బరిలో అనగనగా ఒక రాజు అందరూ ఆదరించాలన్న నవీన్ పోలిశెట్టి

'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం' అని కథానాయకుడు నవీన్ పొలిశెట్టి అన్నారు. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది' అన్నారు. 'ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా' అంది నటి మీనాక్షి చౌదరి.



# మోడ్రన్ గంగ

'కేజీఎఫ్' విజయాల తర్వాత కథానాయకుడు యశ్ నుంచి రానున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్నారు. నయనతార ఈ చిత్రంలో గంగ అనే శక్తిమంతమైన పాత్రలో అలరించనుంది. ఈ విషయాన్ని బుధవారం అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది. నయన్ అందులో మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకుని స్టైలిష్‌గా నడిచొస్తూ కనిపించింది. ఈ సందరరేగా దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు నయన్‌ని ఇప్పటి వరకు చూడనటువంటి విభిన్నమైన పాత్రలో చూడబోతున్నారు. నిజాయతీతో పాటు భావోద్వేగాలు నిండిన లోతైన పాత్రగా ఆమె చేసిన గంగ పాత్ర కనిపిస్తుంది" అన్నారు. ఇక ఈ సినిమాలో నదియాగా కియారా, ఎలిజబెత్‌గా హ్యూమా ఖురేషీ కనిపించనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ మార్చి 19న థియేటర్లలోకి రానుంది.




# సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'

నవీన్ చంద్ర, దివ్య పిల్లై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పి÷–లలై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# చమర్తిని కలిసిన జడ్పిటిసి ముద్దుకృష్ణా రెడ్డి ఇతర టిడిపి నాయకులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 1:**
నూతన సంవత్సరం **సందర్భంగా** గురువారం ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి (సాలాబాద్) బుజ్జి, బొబ్బిలి రాయుడు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్చమర్తి జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ **సందర్భంగా** ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. భేటీలో ఒంటిమిట్ట మండల అభివృద్ధి, గ్రామీణ సమస్యలు, పార్టీ కార్యక్రమాలపై చర్చ జరిగింది. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా కలిసి పనిచేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సరంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చమర్తి జగన్మోహన్ రాజు సూచించారు.
ఈ **సందర్భంగా** చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ, "ప్రజల నమ్మకమే మన బలం. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం పోరాడాలి. నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత చేరువయ్యేలా టీడీపీ నాయకులు పనిచేయాలి" అని సూచించారు. చమర్తిని కలిసిన వారిలో శివారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రమణ, ఎక్స్ సర్పంచ్ భాష, ఎంపిటిసి భాష, పెద్ద రమణ, చెన్నయ్య, శ్రీపతి, జానకి, బూత్ కమిటీ సభ్యులు వెంకటేష్, శ్రీనివాసులు, చంద్రమౌళి, చంద్రశేఖర్, మహిమ్, బి.వి. రమణ, వీరాంజనేయరెడ్డి,బిల్లాలక్ష్మి,నరసయ్య, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బాబయ్య, చౌడయ్య, రాజశేఖర్ యాదవ్,శంకర్,రాజా,వెంకటసుబ్బరాజు,శ్రీనివాసరాజు, శివ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ టీడీపీనేతచమర్తిజగన్మోహన్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు.

**జనసముద్రం ప్రతి నిధి.మైల వరం 01.01.2026.**
నూతన ఆంగ్ల ఏడాదిని ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన నేత మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వగ్రామమైన ఐతవరం గ్రామానికి నాయకులు గురువారం భారీగా తరలివచ్చారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా శుభాకాంక్షలు తెలిపారు.
తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
2026 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుపాలనలోఅందరికీమంచిజరుగుతుందన్నారు. పేదల సంక్షేమంతో పాటు ఏపీ సర్వతోముఖాభివృద్ధి



చెందుతుందన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ ను కలిశారు.

# కళకళలాడుతున్న అన్నమయ్య కొత్త కలెక్టరేట్




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 01:**
మదనపల్లి కేంద్రంగా బుధవారం నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య కలెక్టరేట్ అధికారులతో కళకళలాడుతోంది. గురువారం ఉదయం కలెక్టరేట్ కు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావులు కార్యాలయాలకు హాజరయ్యారు.
వారిని కలవడానికి జిల్లాలోని 25 మండలాల నుంచి అన్ని శాఖల అధికారులు కలెక్టరేట్ కు వచ్చారు. కలెక్టర్, జేసీ, డిఆర్ఓలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 2026 1స్ట్ జనవరి సందర్భంగా, స్వీట్లు పంచిపెట్టి ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుకున్నారు.

# అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం లో నిశాంత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 01:-**
మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ **సందర్భంగా** మదనపల్లె అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 01:-**
మదనపల్లి లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పి.అంజయ్య

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 1**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని గురువారం మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర కార్యదర్శి, డిసి-4 ఛైర్మన్ పంగులూరి అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర 2026 శుభాకాంక్షలు తెలియజేశారు.



# యస్టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**కుందుర్పి, జనవరి 1, జనసముద్రం న్యూస్ :**
మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం యస్టీయు నూతన 2026 డైరీ,క్యాలెండర్ ను కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో విద్యాశాఖ అధికారి యచ్. యన్.తిప్పే స్వామి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుందుర్పి ప్రధానోపాధ్యాయులు యం.గోపీచంద్,యంజెపి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌హర్షద్‌వలి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి యస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.క్రిషమూర్తి మాట్లాడుతూ. యస్టీయు 78 వసంతాలు పూర్తి చేసుకొని 79 వసంతం లోకి అడుగు పెట్టిందనిణుర్తు చేశారు.
ఈసుదీర్గ ప్రయాణం లో ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై అలుపెరుగని పోరాటలు చేసిందని వ్యాఖ్యానించారు, ఎన్నో కష్టనష్టాలు ఎన్నో ఎన్నెన్నో త్యాగాల ఫలితాలు మనము ఇప్పుడు మనందరం అనుభవిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంఘ నిర్మాణం బలోపేతంగా ఉంటే మన హక్కులను సాధించుకోగలమని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం మనకు అనేక సమస్యలున్నాయని, అందులో ముఖ్యంగా కొత్త సంవత్సర కానుకగా 30% ఐ ఆర్ ను ప్రకటించాలని, ఏ.పి.జి.యల్.ఐ, వంటి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, రాధాకృష్ణంరాజు,జిల్లా కార్యదర్శి జె.జయరాములు, జిల్లా సహాయ ఆర్థిక కార్యదర్శి చన్నరాయప్ప, సుబ్బరామప్ప, మండల అధ్యక్షులు, కె. రేవణ , ఆర్థిక కార్యదర్శి మంజునాథ, ఉపాధ్యక్షులు ఆర్.మల్లికార్జున,సిపియస్ కన్వీనర్ గురుస్వామి, సీనియర్ నాయకులు శివలింగప్ప, మహేష్



నాగరాజు,జె.క్రిష్ణమూర్తి, కె. బాబు, వై.మల్లికార్జున, రామాంజనేయులు,హనుమంతరాయుడు,దామోదర్, వీరేష్,పిడి మంజునాథ,లింగరాజు అరుణ,రాజేశ్వరి, నాగవేణి, కృష్ణవేణి, దాదా,మోహన్ బాబు పాల్గొన్నారు

# జెట్టి .మణెమ్మ పార్థవదేహానికి నివాళులు

- **రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు**
- **మాజీ జెడ్.పి.టి.సి వత్తులూరు .సాయి కిషోర్ రెడ్డి**
- **సర్పంచ్ జరుగు. నారాయణరెడ్డి,**
- **సర్పంచ్ పోలి. పాపిరెడ్డి**
- **విశ్రాంత విలేజ్ రెవెన్యూ అధికారి ముక్కా.చంగల్ మనోహర్ రెడ్డి,**

**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ జనవరి 01**
ఆంధ్రప్రదేశ్ నూతన సమీకరణ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామ నివాసులు వాస్తవ్యులు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్న పాపిరెడ్డి పల్లె వాస్తవ్యులు విశ్రాంత రెవెన్యూ విలేజ్ రెవెన్యూ అధికారిముక్కా. చంగల్ మనోహర్ రెడ్డి గారి ముఖ్య అనుచరులు జెట్టి. లక్ష్మీనారాయణ జెట్టి. మణెమ్మ దంపతులు , జెట్టి. లక్ష్మీనారాయణ శ్రీమతి/ ధర్మపత్ని ,జెట్టి .మణెమ్మ గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచిన జెట్టి .మణమ్మ పార్దవ దేహానికి రాజకీయాలకు అతీతంగా పలు రాజకీయ పార్టీ నాయకులు సర్పంచులు వార్డు మెంబర్లు జెట్టి మణెమ్మ పార్థవదేహానికి నివాళులు అర్పించారు రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మాజీ జడ్పిటిసి/మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్/ఓబులవారిపల్లి మండలం వై.ఎస్.ఆర్ .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వత్తలూరు. సాయి కిషోర్ రెడ్డి, రాళ్లచెరువు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పోలీ.పాపిరెడ్డి, ఎల్లాయపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పల్వరైజింగ్ మిల్లు ఓనర్ జరుగు. నారాయణరెడ్డి పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఆళ్ల అర్పణ, ఆళ్ల ఈశ్వరయ్య దంపతులు పలువురు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు హాజరై నివాళులు అర్పించారు పెద్దఓరం పాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సీనియర్ నాయకులు పామూరు రామసుబ్బారెడ్డి, విశ్రాంత విలేజ్ రెవెన్యూ అధికారి ముక్కా.చంగల్ మనోహర్ రెడ్డి, పెద్దఓ రంపాడు సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి. సుబ్బారెడ్డి, రాళ్లచెరువు పల్లె సీనియర్ నాయకులు పోలీ. శివరామిరెడ్డి,పాపిరెడ్డి పల్లె యువ నాయకులు చల్లా .వేణుగోపాల్ రెడ్డి, మూరి వెంకటరెడ్డి, బీ.సీ నాయకులు , మడితపు నారాయణ దంపతులు, పల్లపు వెంకటేష్, ఇరుగు దిండ్ల బాలకృష్ణ ,ఇరుగుదెండ్ల.దేవుడు, రైల్వే కోడూరు నియోజకవర్గం సీనియర్ దళిత నాయకులు కనపర్తి ఈశ్వరయ్య మరియు వారి అనుచరులు భారీగా తరలివచ్చి నివాళులు అర్పించారు ఓబులవారిపల్లి మండలం



పలువురు మండల నాయకులు రాజకీయాలకు అతీతంగా పలువురు నివాళులు అర్పించారు భారీ సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు సంస్థల ఉద్యోగులు జెట్టి మణమ్మ పార్థవ దేహానికి నివాళు లర్పించారు సాయంత్రం మూడు గంటల 30 నిమిషాల నుండి ఆరు గంటల 30 నిమిషాల వరకు అంత్యక్రియలు భారీ జన సందోహం మధ్యన జరిపించిన గ్రామ పెద్దలు జెట్టి పెంచలమ్మ ,జెట్టి రామయ్య దంపతులు, జెట్టి సుబ్రహ్మణ్యం, పాణ్యం ఈశ్వరయ్య, దాంట్ల చిన్నయ్య, కోటపాటి రామ్మోహన్, నాయుడు సామాజిక వర్గం ప్రముఖులు పాల్గొని జరిపించారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,,కర్రిదుర్గారెడ్డి, జనవరి:01**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి గ్రామ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంపీటీసీ మేడపాటి ఆనంద రెడ్డి సహకారంతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు.
ఈ **సందర్భంగా** డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ఆనంద రెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు.
బలభద్రపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి పునాదులు వేసిన వ్యక్తిగా ఆనంద రెడ్డి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా



నిలుస్తూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు గ్రామ రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.
ఈకార్యక్రమంలోమేడపటి ఆనంద రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విధేయుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని స్పష్టం చేశారు.గ్రామ నాయకులతో కలిసి ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటామని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు.పార్టీ పట్ల కట్టుబాటుతో, ఐక్యతతో ముందుకు సాగడమే తమ లక్ష్యమని ఆనంద రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి గుబ్బల లాజర్ బాబు, ఎంపీటీసీ-1 సబ్బెళ్లసుజాతావీరరాఘవరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు మండ వీర రాఘవ రెడ్డి, తేతల శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, నల్లమిల్లి వెంకట కృష్ణారెడ్డి, కర్రీ సత్యనారాయణ రెడ్డి, మరియు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు ఉచితంగా 10 లక్షల రూపాయల విలువ గల వినికిడి పరికరాలు పంపిణీ.

**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం (జనసముద్రం )న్యూస్ జనవరి 1**
వివిధ ప్రాంతాలలో చెవులు వినపడక బాధపడుతున్న పేద ప్రజలకు రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినికిడి పరికరాలు అందించడం జరిగింది. ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో చాలామందికి చెవులు వినపడగా ఇంట్లో వారితోనూ మరియు బయట వారితో ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి రెండవ దశనందు 60 మందికి ఉచితంగా వినికిడి పరికరాలు పంపిణీ చేశామని తెలియజేశారు. ఒక్కొక్క మిషిన్ 20000 రూపాయలు అని మొత్తం పరికరాలకు 10 లక్షల



రూపాయల ఖర్చయిందని తెలియజేస్తూ. భవిష్యత్తులో చెవి సమస్యలు ఉన్నవారికి పరికరాలు తెచ్చిస్తామని తెలియపరిచారు
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోమియోపతి



డాక్టర్ లక్ష్మీనరసయ్య, ట్రస్ట్ శ్రేయోభిలాషి అంజన బాబు గారు, ట్రస్టు సభ్యులు బావాజీ, కళ్యాణ్, వెంకీ, శ్రీహరి, దివ్యాంగులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల ఎమ్మెల్యే జేబిఆర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి ఎస్సీ నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 1**
ఈ నూతన సంవత్సరం(2026) అందరికీ అంతా మంచే జరగాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలుగజేయాలని, జీవితంలో సంతోషం, ఆనందం, విజయం నింపాలని, అన్ని రంగాలలోసంక్షేమ అభివృద్ధి జరగాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ భగవంతుని కోరారు. గురువారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్ నందు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, టిడిపి కార్యకర్త గుత్తివందనం పాల్గొని ఆయన చేతులకు నోట్ బుక్స్ అందజేస్తూ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## వైసీపీ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 01:**
2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్.పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం ఎర్రతివారిపల్లిలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహానికి వెళ్ళి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఈ **సందర్భంగా** ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పెద్దాయన తోకలిసి పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పట్లవీడు టీడీపీ బృందం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 1:**
నూతన సంవత్సరం సందరరేగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ని వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు), లింగారావు యాదవ్, కొండ యాదవ్, షేక్ భాషా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో గురువారం ఎంపీ ని కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వెళ్ళిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 1**
కొత్త సంవత్సరం **సందర్భంగా** పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యేజూలకంటి బ్రహ్మానందరెడ్డి కి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపే నిమిత్తం మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్ లో భారీ ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం నుంచిటీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు ఆధ్వర్యంలో నక్కా శ్రీను, తూము పుల్లయ్య, బద్రి పలువురుటీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బైకుల పై ర్యాలీ గా మాచర్ల వివియన్ గార్డెన్ కి తరలి వెళ్ళి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నూతన సంవత్సర (2026) శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే జేబిఆర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 1;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని నెహ్రూనగర్ లో గల వివియన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర (2026) వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
పుష్పగుచ్ఛం అందజేసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## వెలగలేరు గ్రామ టీడీపీ నేతలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**.జనసముద్రంన్యూస్, జనవరి 1;**
జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుభాకాంక్షలు తెలిపారు.
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారిని గ్రామ టీడీపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చిరుమామిళ్ల రవికుమార్ తో పాటు టీడీపీ నాయకులు, ఉపసర్పంచి కిలారు వెంకటరత్నం, ఏపూరి రవి, జమ్ముల శేషగిరిరావు తదితర నాయకులు ఐతవరంలో ప్రత్యేకంగా కల్సి శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అభినందనలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు.

**జనసముద్రం ప్రతి నిధి.మైల వరం 01.01.2026.**
నూతన ఆంగ్ల ఏడాదిని ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన నేత మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వగ్రామమైన ఐతవరం గ్రామానికి నాయకులు గురువారం భారీగా తరలివచ్చారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




2026 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు పాలనలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. పేదల సంక్షేమంతో పాటు ఏపీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు శాసనసభ్యుడు కృష్ణప్రసాద్ ను కలిశారు.

## ఆర్డీవో కార్యాలయాలును పర్యవేక్షించండి.

**-అవినీతికి అడ్డుకట్టు వేయరా**
**- రెవెన్యూ కార్యాలయాలలో ఇస్టారాజ్యాంగ వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు.**

**కుందుర్పి జనవరి 1,జన సముద్రం న్యూస్:**
కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని రెవెన్యూ కార్యాలయాలులో రెవెన్యూ అధికార్లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తుంటే అయ్యా కళ్యాణదుర్గం ఆర్డీవో .మీరు వీరిపై పర్యవేక్షణ ఏంచేస్తున్నారు కానీ సూర్యోదయ సమాచార హక్కు పరిరక్షణ సమితి, వ్యవస్థాపక ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు బి గోపాల్ సూటిగా ప్రశ్నించారు.
బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.
రెవెన్యూ అధికార్లు చట్టపరంగా చేయవలసిన. పనులుచేయడం.మాని,స్వలాభాలకోసం.దళారులను. ఏర్పాటుచేసుకొని వసూళ్ళు.చేసుకుంటుంటే మీరు ఉన్నతాధికారికూడా.వాటాలకోసం చట్ట వ్యతిరేకమైన పనులుచేస్తున్నారు పని ఆరోపించారు మిరు పైఅధికారిగా పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత జవాబుదారితనం ఉన్న అధికారి వారు దుర్వినియోగమునకుపాల్పడుతు వున్నారని విమర్శించారు. ఐపిసి సెక్షన్ 14.ప్రకారం అధికార ధుర్వి నియోగం. చేస్తున్నారు ఘటుగా విమర్శించారు.
ఈ నేపథ్యంలో ప్రజల.పనులు పరిష్కరించడం గాలికి.వదిలేసి,ఎవరికో వుడిగంచేస్తున్నారు పని ధ్వజమెత్తారు.ఇలాగఅనేకసార్లు మిమ్ములను. హెచ్చరించిన మీకు.చీమకుట్టినట్టు కూడాలేదుని వ్యాఖ్యానించారు. ఇందులో బాగంగా.కుందుర్పి తాశీల్దార్ మరియు.వారి.సిబ్బంది.ముఖ్యముగా డిప్యూటీ తాసిల్దార్ తిప్పేస్వామి అందరూ పౌరులకు. జవాబ్దారులుగా బాధ్యత వహించాల్సి ఉండక మీరు విస్మరించారుని గుర్తు చేశారు. విధులు సమయంలో ఫోన్లుచేస్తే వీరు స్పందించడం లేదున్నారు .దీనికినాకు కారణాలు కావాలిని చెప్పారు.
అధికారులు వీధి నిర్వహణలో చాలా నిర్లక్ష్యముగా వ్యవహరిస్తున్నారు.
అన్నిటికన్న విచారించ దగ్గవిషయం ఏమనగా, కార్యాలయంలోఅందరూ.వసూళ్ళరాయుళ్ళేని అవినీతి ఇక్కడ తారాస్తాయికి చేరినది అన్నారు .కానీ మిరు పై అధికారి మీకు కళ్ళుండి కనపించదా లేదా నా వాటా నాకువస్తే చాలుని ఎవరు ఎటుపోతే నాకేమిటిన్న రీతిలో అనుకుంటున్నారా ప్రశ్నించారు.
ఇప్పటికైనా కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి, ఆర్డీవో వసంత బాబు ఇకనుండైన వెంటనే స్పందించి తాసిల్దార్ కార్యాలయంలో తారాస్థాయి చేరిన అవినీతికి అడ్డుకట్టి చర్యలు చేపట్టేలా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
లేని పక్షంలో తాము తీవ్రంగా స్పందించి ప్రతిఘటిస్తామనితెలిపినారు. పత్రికలలో ప్రచరితమైన వార్తలపైన తీవ్రముగా మిరు ఎందుకు. స్పందించి.చర్యలు.తీసుకోవడంలేదుని మాట్లాడారు. మీవల్లా.పౌరహక్కులకు తీవ్రమైన విఘాతం కలుగుతున్నపట్టించుకోవడం బాధాకరమైన విషయం అన్నారు. తమ స్థాయిలో.చర్యలు చేపట్టనందున అధికారులుఇష్టరీతిన.వ్యవహరిస్తున్నారు.పిల్లిగుడ్డిదైతే ఎలుక నాట్యం.చేసినట్లుందిని వాపోయారు. ఇకా మీవ్యవహారం తీరు ఇకనైన మార్చుకోమని హితవు పలికారు.మిరు మారక పోతే ఇక ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. మిరు మారకపోతే అన్ని ప్రజాసంఘాలను కలిసొచ్చే ప్రతిఒక్కరిని కలుపుకొని బారీగా మీ కార్యాలయం ముందు ధర్నా.ఏర్పాటు. చేస్తామని ఆయన ఈ**సందర్భంగా** తెలాయజేసారు.



## టిడిపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు







**- టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్**
**- హాజరైన చమర్తి జగన్మోహన్ రాజు**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 1:**
కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన శుభ సందరరేలో మండల ప్రజలు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చమ్మర్థి జగన్మోహన్ రాజు అన్నారు స్థానిక ఒంటిమిట్ట బస్టాండ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పార్టీ ఆఫీసుకు విచ్చేసి శాలువ గజమాలలు బొకేలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు . ఈ సెలబ్రేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాటు చేశారు ఈ **సందర్భంగా** టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతి ఒకటి అమలైపోయాయి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్క పార్టీ ఐక్యత కోసం కృషిచేసి రాబోయే స్థానిక ఎలక్షన్లో కూటమి ఘన విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి అమలు అయిపోయాయి మహిళలు ఉచిత సౌకర్యంపై రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రభుత్వానికి పట్టం కట్టబోతున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు గజ్జల నరసింహారెడ్డి ఎస్వీ రమణ తుమ్మలగుంట ఈశ్వరయ్య ఆలూరి వెంకటసుబ్బయ్య బొబ్బిలి రాయుడు లాయర్ రామదాసు కట్టా సుబ్బరాయుడు సాలాబాద్ బుజ్జి నామాల వెంకటయ్య రోశయ్య పత్తి సుబ్బరాయుడు గఫార్ రెహమాన్ పార్టీ అభిమానులు కార్యకర్తలు అన్ని పంచాయతీలలోని ముఖ్య నాయకులు అందరూ హాజరయ్యారు

## మున్సిపల్ కార్యాలయానికి దాత పేరు..!!

**- కార్యాలయ స్థలం దానం చేసిన అక్కల గంగాధరరావు నాయుడు..!!**
**- దాత పేరు గుర్తుగా బాధ్యతగా పేరు పెట్టిన చైర్మన్ చిట్టిబాబు...!!**
**- పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపిన జన సేన నేత అక్కల గాంధీ...!!**

**జనసముద్రం, ప్రతినిధి (కొండపల్లి)1-1-2026 :**
కొండపల్లి నాటి పంచాయితీ కార్యాలయం నేటి మున్సిపాలిటీ కార్యాలయం కోసం విలువైన స్థలాన్ని దానం చేసిన దాతకు గౌరవం దక్కింది. కొండపల్లి పంచాయితీ మొదటి సర్పంచ్ గా కొండపల్లి ప్రజలకు విలువైన సేవలు అందించిన అక్కల గంగాధర్ నాయుడు (మునుసుబు) పేరు కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయం కు పెట్టారు.
నాటి పంచాయితీ కార్యాలయం కోసం సుమారు 20 సెంట్లు మేర స్థలాన్ని దానం చేసిన గంగాధర్ నాయుడు కొండపల్లి లో మరికొన్ని భూములు ప్రభుత్వ అవసరాల కోసం దానం చేసారు. పంచాయితీ నుండి మున్సిపాలిటీ గా అవతరించిన కొండపల్లి కార్యాలయానికి దాత పేరు పెట్టడం లో గత పాలకులు విఫలం అయ్యారు. అయితే ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు బాధ్యత గా వ్యవహరించి స్థల దాత పేరు కార్యాలయం పై లిఖించారు. కొండపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయం పై అక్కల వారసులు జనసేన మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు( గాంధీ ) హర్షం వ్యక్తం చేశారు. అనివార్య కారణాలతో ఇప్పటివరకు స్థలం దానం చేసిన వ్యక్తి పేరుస్థానికప్రజలకు తెలియకుండా పోయిందన్నారు. అయితే ప్రస్తుత మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యత గా స్థల దాత పేరు పెట్టడం ఇతరులకు ఆదర్శమని కొనియడారు. చారిత్రత్మక కొండపల్లి కి మొట్ట మొదటి సర్పంచ్ గా, మునుసుబు గా, జిల్లా పరిషత్ సభ్యుడు గా విశేష సేవలు అందించిన అక్కల గంగాధర్ నాయుడు (మునుసుబు) కు ఇప్పుడే గౌరవం దక్కిందన్నారు. అయన మరో వారసుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కల ప్రసాద్ కూడా మున్సిపాలిటీ పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
## రైతులకు బాసటగా నిలిచేందుకే ప్రభుత్వం కందులు కొనుగోలు చేస్తుంద ని వెల్లడి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జనవరి 1):**
తాండూర్ వ్యవసాయ మార్కెట్ వారి సహకారంతో నాఫెడ్ మరియు సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో తాండూర్ మండల కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి రైతులకు బాసటగా నిలిచేందుకే ప్రభుత్వము కందులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు. రైతులు కొనుగోలు కేంద్రంలోనే వికారయాలు జరిపి మద్దతు దరను పొందాలని తెలియజేసారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ అద్యక్షులు జాదవ్ ధారాసింగ్, డీసీసీ వైస్ చైర్మన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డైరెక్టర్లు అజ్మత్ అలీ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు





H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ప్రీ ప్రైమరీ స్కూల్ విధానాన్నీ వెంటనే రద్దు చేయాలి


**- తాండూర్ మండల కేంద్రంలో చెన్ గేష్ పూర్, ఓగిపూర్ గ్రామలలో ప్రీ ప్రైమరీ విద్య బోధన అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్ కు అప్పజెప్పాలని సిఐటియు డిమాండ్**





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జనవరి 1):**
తాండూర్ మండలం సిఐటియు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రీ ప్రైమరీ సెంటర్ లను చెన్గేష్ పూర్ ఓగిపూర్ గ్రామాలలో వెంటనే రద్దు చేయాలని లేకుంటే విద్య బోధన అంగన్వాడీ టీచర్స్ కు అండ్ హెల్పర్స్ కు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక హెచ్ఎం కు గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్య అంగన్వాడి సెంటర్లకు నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తుందని అని అన్నారు. అంగన్వాడీ టీచర్ హెల్పర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇయ్యాలని ఉద్యోగ భద్రత కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని మినీ అంగన్వాడి టీచర్స్ పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేసారు.
రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్స్ కు హెల్పర్స్ కి ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
గ్రామాలలో నిరుపేదలైనటువంటి గర్భిని బాలింతలకు చిన్న పిల్లలకు అందుతున్న సేవలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నూతన విద్య విధానం పేరుతో ప్రీ ప్రైమరీ అంగన్వాడి సెంటర్లను నిర్వీర్యం చేయడానికి పేద ప్రజలకు పౌష్టికాహారం అందకుండా చేయడానికి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలను కాపాడుకోవాలని సిఐటియు అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూర్ మండలము టీచర్స్ మనందమ్మ చంద్రకళ సావిత్రిమ్మ పద్మ, నరేంద్రమ్మ,ఇందిర,సుజాత,లక్ష్మి, పద్మ,సునీత, పార్వతమ్మ తధితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఓర్సు ముత్యాలు



**జనసముద్రం న్యూస్ జనవరి 01: డిండి :**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని నల్లగొండ జిల్లా గుండపల్లి డిండి మండలం వావిల్ కోల్ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓర్సుముత్యాలు కలిసినట్లు తెలిపారు.
గురువారం ఎర్రబెల్లి లోని ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కెసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం కెసిఆర్ ఆశీర్వచనం పొందినట్లు ముత్యాలు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని డిండి మండలంలో బిఆర్ఎస్ జెండా గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ పనిచేయాలని సూచించినట్లు,కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కెసిఆర్ వెలుబుచ్చినట్లు ఓర్సు ముత్యాలు తెలిపారు.




## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలో పాల్గొన్న తలుపుల మండల కూటమి నాయకులు





**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా**
**తలపుల మండలం( జనసముద్రం) న్యూస్ జనవరి 1:**
ఈ రోజున తలుపుల మండలం తలుపుల మూడు రోడ్ల కూడలి నందు మండల కన్వీనర్ మేడ శంకర్ ఆధ్వర్యంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా బానసంచా కాల్చి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు అలాగే తలుపుల మండలం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు కాంక్షలు తెలుపడం అయినది. .ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ వీర భార్గవ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొమ్మెర కృష్ణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఓబుల్ రెడ్డి,మాజీ మండల కన్వీనర్ ముబారక్, కొత్తచెరువు చైర్మన్ కొవ్వూరి రాజారెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయచంద్ర,జిల్లా బీసీ సెల్ గంగరాజు,సర్పంచులు శ్రీరామ్ రెడ్డి, దేవేంద్ర నాయక్, వెంకట నారాయణ,క్లస్టర్ ఇంచార్జి వల్లెపు గంగరాజు,నాయకులు రామ్మోహన్,విశ్వనాథ రెడ్డి, శ్రీశైలం రమణ, శంకర్ రెడ్డి, రాధాకృష్ణ,శ్రీనివాసుల రెడ్డి, పార్థ సారధి,యూనిట్ ఇంచార్జి లు రామాంజినేయులు, ఆంజనేయులు,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## కోళ్ల బైలు ఘాట్ లో ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 01:-**
అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలో ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ తీవ్రంగా గాయ పడ్డాడు. గురువారం జరిగిన ఘటనపై బాధితుని కుటుంబీకుల కథనం.. కోళ్లబైలు గ్రామం, దిగువపల్లెకు చెందిన బాబురెడ్డి(23), ట్రాక్టర్లో మదనపల్లికి బయలుదేరాడు. ట్రాక్టర్ మార్గమధ్యంలోని మేకలవారిపల్లి మార్గంలోని ఘాట్ రోడ్డులో వస్తుండగా, ఘాట్ లో కంట్రోల్ తప్పి బోల్తా పడింది. ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని వెంటనే మదనపల్లెకు తరలించారు.



## ఎమ్మెల్యే జూలకంటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనురాధ

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 1;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని నెహ్రూనగర్ లో గల వివియన్ గార్డెన్ లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి మాచర్ల పట్టణ టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ పుష్పగుచ్ఛం అందజేసినూతనసంవత్సర (2026) శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఏడు మండలాల నుంచికూటమి నాయకులు ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర వేడుకలు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జీలుగుమిల్లి న్యూస్ జనవరి 1**
జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం 2026వేడుకలుఅత్యంతఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీ సంఖ్యలో హాజరై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు అందజేసి ఆత్మీయంగా అభినందించారు.
అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించబడినందుకు హర్షం వ్యక్తం చేస్తూ,
ఈ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న సంవత్సరంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివృద్ధి దిశగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.



## క్షేత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీవారు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి1**
ద్వారకాతిరుమల.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు గురువారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.
తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## గుడివాడలో రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి జనవరి.01.**
స్థానిక గుడివాడ పట్టణంలో డిసెంబర్ 31 నైట్ ఏ జీ కే స్కూల్ వద్ద ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించిన గుడివాడ నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి సభ్యులు ఎన్నో ఆశలు,ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒక్క ఆహ్లాదకరమైన పండగవాతావరణంలో గుడివాడ నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలిఅధ్యక్షులు వద్దే గిరి,వంగురు ఆంజనేయులు, రామారావు, ఆకుల నాగసుబ్రహ్మణ్యం, వేగే వెంకట తరుణ్, సాయన నాని,పట్టపు శివ, గుడివాడ రంగా తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణలతో మార్మోగిన శ్రీవారి క్షేత్రం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 1:**
ద్వారకాతిరుమల. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా గోవిందనామాలతో ఆలయ ప్రాంగణం గురువారం మార్మోగింది. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు.శ్రీవారి నిత్య కళ్యాణం లో 66 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.





## ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపిన తల్లం భరత్ కుమార్ రెడ్డి..!!

**తిరుపతి జిల్లా ఇంచార్జ్ న్యూస్ జనవరి 1 జనసముద్రం న్యూస్తిరుపతి జిల్లా :**
రైల్వే కోడూరు నియోజకవర్గం నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పుష్పగుచ్చం శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పూడా ఛైర్మన్ మధుబాబు స్వగృహంలో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు



**జనసముద్రంన్యూస్,మాచర్ల, జనవరి 1;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పూడా ఛైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మధుబాబు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాచర్ల పట్టణం లోని నెహ్రూనగర్ లో గల వివియన్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నరసరావుపేట పట్టణంలో పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు మధుబాబు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ న్యూ ఇయర్ కి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. తనకు పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ (పూడా ఛైర్మన్) గా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా జరిగిన 2026 నూతన సంవత్సర వేడుకలు ముఖ్య అతిథిగా పాల్గొన్న రూరల్ సీఐ నఫీజ్ భాషా



**జనసముద్రంన్యూస్ మాచర్ల, జనవరి 01.**
నూతన సంవత్సర వేడుకలను పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో గురువారం సీఐ నఫీజ్ భాషా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ భాషా, మాచర్ల రూరల్ ఎస్ఐ సంధ్యారాణి, వెల్దుర్తి ఎస్ఐ సత్యనారాయణ, నాగార్జునసాగర్ ఎస్ఐ అశోక్ కుమార్ పాల్గొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి కి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కారంపూడి టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 1;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని వివియన్ గార్డెన్ లో గురువారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, చప్పిడి రాము, తండా మస్తాన్ జానీ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.


## టిడిపి సీనియర్ నాయకుడు కి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 1**
ద్వారకాతిరుమల. ద్వారకా తిరుమల మండలం రామన్నగూడెం పంచాయితి దేవినేనివారి గూడెం గ్రామ స్థానికులు ద్వారకా తిరుమల మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు సుంకవల్లి బ్రహ్మయ్యకు గురువారం ఆయన స్వగ్రామానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి సుబ్బారావుబ్రహ్మయ్య మాట్లాడుతూ 2025 లో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాల్ని అందించిందన్నారు.రాష్ట్రప్రజలకు 2026 సంవత్సరంలో రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలోని స్థానిక టిడిపి నాయకులు ముళ్ళపూడి శ్రీను, తుంపాటి సతీష్, సుంకవల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోశమ్మ తల్లి దేవాలయ పరిసరాల్లో అపరిశుభ్రంమురుగు నీరు చెత్త,చెదారంతో పరిసరాలు అపరిశుభ్రం





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జనవరి 1)**
పెద్దేముల్ మండల కేంద్రంలో రైతు వేదిక వెనకాల గల పోశమ్మ తల్లి ఆలయ పరిసరాలు చెత్త చెదారంతో అపరిశుభ్రంగా మారాయి.ఎస్సీ కాలనీ నుంచి వచ్చే డ్రైనేజీ నీరు పోశమ్మ ఆలయం ప్రక్క నుంచి వెళ్లడానికి కాల్వ ఉంది.అక్కడ పరిసర ప్రాంతాల రైతులు కొందరు వరి పంటను సాగు చేయడానికి ఈ మురుగు నీరును వినియోగిస్తున్నారు.ఆ మురుగు నీరు వెళ్లే కాలువకు అడ్డంగా మట్టిని పోసి ఆ నీటిని వారి పొలాలకి మలిపి వరి పంటను సాగు చేస్తున్నారు.అలా చెయ్యడం వల్ల మురుగు నీరు పైకి ప్రవహించి ఆలయ పరిసరాలు అపరిశుభ్రం అవుతున్నాయని గ్రామస్తులు వాపోయారు మల్లొక్క సారి పునరావృతం కాకండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిని చేసిన ఎమ్మెల్యే



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జనవరి 1)**
అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్,యాలాల్, పెద్దేముల్,తాండూరు మండలాలకు మరియు తాండూరు పట్టణానికి చెందిన దాదాపు 88 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 39,56,000 రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విరితో పాటు డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్,డీసీసీ వైస్ చైర్మన్ రవిగౌడ్,మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోల్ల బాల్ రెడ్డి,తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాలా,కోట్పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య వైస్ చైర్మన్ నారాయణ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,ప్రభాకర్ గౌడ్, నీరజా బాల్ రెడ్డి, పెద్దేముల్ యువనాయకులు మహిపాల్ రెడ్డి, రియాజ్ వివిధ మండలాల సీనియర్ నాయకులు,యువనాయకులు తధీతరులు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి పోటెత్తిన భక్తులు శివుడి దర్శనానికి తరలివచ్చిన భక్తులుసమరు 25 వేల మంది భక్తులు





**శంకర్ పల్లి,(జనసముద్రం న్యూస్ జనవరి 01)**
శంకర్పల్లి మండలం చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దపు శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సుమారు 25 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు క్యూలైన్లో నిలబడి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులు అభిషేకాలను రద్దు చేయగా, ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సరంలో ఆలయ దర్శనం చేస్తే శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమని ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్ తెలిపారు.దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టిందని భక్తులు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐలు శ్రీనివాస్ గౌడ్, వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కారంపూడి టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 1;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని వివియన్ గార్డెన్ లో గురువారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి పూల బొకే అందించి కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు బొమ్మినేని శేషగిరి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ చిన్న నర్సిములు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జనవరి 1)**
పెద్దేముల్ మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రం 1 లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గోని కేక్ కట్ చేసి విద్యార్థులకి కేక్ తినిపించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దేముల్ సర్పంచ్ చిన్న నర్సిములు ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు బోయిని విజయలక్ష్మి, ఎర్ర లక్ష్మి,సహాయకురాలు పద్మమ్మ,విద్యార్థి ని,విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల LOC అందజేసిన భీమ్ భరత్శంకర్ పల్లి,



**(జనసముద్రం న్యూస్ జనవరి 01)**
శంకర్పల్లి మండలంలోని జన్వాడ గ్రామానికి చెందిన లింగం వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్సకు వైద్య సహాయం అవసరమైన నేపథ్యంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ను సంప్రదించారు. స్పందించిన భీమ్ భరత్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.ఒక లక్షల ప్రపోజల్ LOC మంజూరు చేయించారు.సంబంధిత గాజను బుధవారం మంత్రి అధికారిక నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ బాధితుడికి మంచి వైద్యం అందించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.

## నీటి సమస్యపై స్పందించిన టంగుటూరు సర్పంచ్బద్దం హరిత కృష్ణారెడ్డిశంకర్ పల్లి,



**(జనసముద్రం న్యూస్ జనవరి01)**
శంకర్ పల్లి మండలం టంగుటూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి తమ సొంత నిధులతో బోరు వేయించి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని 6వ వార్డులో తీవ్ర నీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి రావడంతో, 6వ వార్డు సభ్యుడితో కలిసి గురువారం నూతన బోరు వేయించామని సర్పంచ్ తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.గ్రామంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి ప్రజల సహకారం, అండదండలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కొండకల్, కొండకల్ తండాలో 250 కొత్త వీధీ దీపాలు ఏర్పాటు

సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో




**శంకర్ పల్లి,(జనసముద్రం న్యూస్ జనవరి01)**
గ్రామాభివృద్ధి కార్యక్రమంగా కొండకల్ మరియు కొండకల్ తండాలో సుమారు 250 కొత్త వీధీ దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఎరుకలి శేఖర్, ఉప సర్పంచ్ సీతారాం రెడ్డి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం రాత్రి భద్రతను పెంచడం, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడం లక్ష్యంగా ఉంది. గ్రామస్తులు దీపాల ఏర్పాటుతో రాత్రి ప్రమాదాలు, అక్రమ కార్యకలాపాలు తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పాలకవర్గాన్ని అభినందించారని, గ్రామాభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని పాలకవర్గం స్పష్టం చేసింది.